TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 93 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.28.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

మమత హాస్పిటల్

ప్రసూతి మరియు జనరల్ (ప్రసూతి & సర్జికల్)

24/7 Emergency Services

సంతానలేమి వారికి ప్రత్యేక చికిత్స కలదు

ఉచిత మెగా వైద్య శిబిరము

అందరూ వినియోగించుకోగలరు

తేది: 24-09-2025 బుధవారము రోజున



అందుబాటులో ఉన్న మందులు ఉచితంగా ఇవ్వబడును.

డా॥ మహాలక్ష్మి

యం.బి.బి.యస్., డి.ఎన్.బి.

Obstetrics & Gynaecology

Regd. No. 06626

స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు సలహాలు, సూచనలు ఇవ్వబడును.

* ప్రెగ్నెన్సీ టెస్ట్ ఉచితంగా చేయబడును * మూత్ర పరీక్ష ఉచితంగా చేయబడును

క్యాంపులో చూపించుకున్న వారు నెలలోపల ఆదిలాబాద్ లోని మమత హాస్పిటల్ లో ఏ ఇతర సమస్యలకైనా చూపించుకుంటే ఓపి ఫీజు లేకుండా ఉచితముగా చూడబడును.

ఈ క్యాంపులో చూయించుకున్న వారికి

నార్మల్ డెలివరి రూ॥ 10,000/- సిజరిన్ డెలివరి రూ॥ 15,000/-

• గర్భవతులు • సంతానం లేనివారు • అధిక రక్తస్రావం సమస్య • తెల్లబట్ట సమస్య • మూత్ర సమస్య • కడుపు నొప్పి సమస్య • గడ్డలు

ఈ క్యాంపులో చూపించుకున్న వారికి సర్జరిలో 25% 1 సంవత్సరం వరకు రాయితి ఇవ్వబడును.

నటరాజ్ టాకీస్ ఎదురుగా, ఆదిలాబాద్. సెల్. 9160116018

# రైతుకు నష్టం కలగొద్దు

## కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వర్ష సూచనల నేపథ్యంలో ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా కొనుగోళు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సీఎం ఆదేశాలతో సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను ప్రభావం తెలంగాణపై ఉండే అవకాశముండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. వానాకాలం ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బతినకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లను వినియోగించి చెడిపోకుండా చూడాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన రవాణా వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాబోయే 30 నుంచి 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో వరి కోతలు నిలిపేస్తే రైతులకు ఇబ్బంది ఉండదని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటికే 4,428 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్టు తెలిపారు. మిగిలిన 3,814 కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలన్నారు.

సోమవారం నాటికి 22,433 మంది రైతుల నుంచి 1,80,452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. అందులో దొడ్డు రకం 73,628 మెట్రిక్ టన్నులు, సన్నాలు 1,06,824 మెట్రిక్ టన్నులున్నాయనీ, వాటి విలువ రూ.431.09 కోట్లు అని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలనీ, కొనుగోలులో రైతులకు ఎక్కడా ఆటంకాలు కలుగకుండా చూడాలని అన్నారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.

అవినీతి ఉపేక్షించం

ధాన్యం కొనుగోలు సమయంలో అవినీతి చోటు చేసుకుంటే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఈతరహా ఆరోపణలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం రైతుపక్షపాత ప్రభుత్వమని గుర్తుచేశారు.ఏ కారణం చేతనైనా సరే రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ఈ సమావేశంలోరాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,డైరెక్టర్ హనుమంతుకొండుబా,మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి పాల్గొన్నారు.

## లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు



రాయ్‌పూర్ :అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం 21మంది మావోయిస్టు కేడర్‌లు లొంగిపోయినట్లు పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఎకె-47 సహా పలు ఆయుధాలను అప్పగించారని అన్నారు. బస్తర్ రేంజ్ పోలీసులు ప్రారంభించిన 'పునామార్గెం: పునరావాసం ద్వారా పునరుద్ధరణ' చొరవ కింద వారు ఆయుధాలు విడిచిపెట్టారని అన్నారు. లొంగిపోయిన వారిలో 13మంది మహిళలు ఉన్నారు. 21మందిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా ఉన్నారు. 21మందిలో నలుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు, ఎనిమిది మంది దిగువస్థాయి సభ్యులు ఉన్నారు. వీరందరూ సిపిఐ (మావోయిస్ట్) కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్-జోనల్ బ్యూరో) కుమారి/కిస్కోడో ఏరియా కమిటీకి చెందినవారని ఆ అధికారి తెలిపారు.

## నేటినుంచి పీజీలాసెట్ తుదివిడత కౌన్సెలింగ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎల్ఎల్ఎం కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీలాసెట్ తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు లాసెట్ ప్రవేశాల కన్వీనర్ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నుంచి ఈనెల 30 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ (మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు మాత్రమే)తోపాటు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఈనెల 31న అర్హులైన అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. 31 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. అదేనెల ఐదో తేదీన సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. వచ్చేనెల ఆరు, ఏడు తేదీల్లో కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు చేరాలని సూచించారు. ఒరిజినల్ ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. ట్యూషన్ ఫీజును చెల్లించాలని తెలిపారు.

## ప్రతి వ్యక్తి స్వీయ విజిలెన్స్ అధికారిగా ఉండాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రతి వ్యక్తి స్వీయ విజిలెన్స్ అధికారిగా ఉండాలని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా చైర్మెన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.పద్మనాభయ్య సూచించారు. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో సోమవారం నుంచి నవంబర్ 2 వరకు నిఘా అవగాహనా వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఏడాదికి నిఘా-మన ఉమ్మడి బాధ్యత అనే అంశంపై నిర్వహిస్తున్నారు. సోమవారం హైదరాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025 ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మనాభయ్య, గౌరవ అతిథిగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ హాజరయ్యారు. వారు 58వ ఎడిషన్ విజిలెన్స్ బులెటిన్ అనిమిషను విడుదల చేశారు. దీనిని దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా పద్మనాభయ్య మాట్లాడుతూ దేశానికి రైల్వే, రక్షణశాఖలు మూలస్థంభాలనీ, అవి దేశాన్ని అనుసంధానిస్తున్నాయని తెలిపారు. సంస్కృతులను మమేకం చేస్తూ భారత ఆర్థిక వ్యవస్థలో ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని చెప్పారు. విజిలెన్స్ %-% మన ఉమ్మడి బాధ్యత అనేది కేవలం నినాదం కాదనీ, ఆచరణ కోసం పిలుపని ఆయన చెప్పారు. విజిలెన్స్ విభాగం పనితీరు, సుపరిపాలన, చట్ట నియమాలు, పారదర్శకత, పౌర కేంద్రీకృత, భాగస్వామ్య విధానం తదితర అంశాలను ఆయన వివరించారు. విజిలెన్స్ విభాగం రోజువారీ పనిలో ఈ సూత్రాలను వర్తింపజేస్తే కేసులు తగ్గుతాయని ఆయన సూచించారు. సైబర్ మోసాలు పెరగకుండా, అలాంటి కేసులను నివారించేందుకు అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. సత్యప్రకాష్ మాట్లాడుతూ విజిలెన్స్-ఉమ్మడి బాధ్యత అనేది భారతీయ రైల్వేలకే కాకుండా మొత్తం సమాజానికి అవసరమని తెలిపారు.

విజిలెన్స్ అనేది ప్రతి వ్యక్తి తన చర్యలు, నిర్ణయాలు, సమగ్రత ద్వారా సమర్థించాల్సిన సమిష్టి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి రోజు సజావుగా కార్యకలాపాలు నిర్వహించే దక్షిణ మధ్య రైల్వేలో సమగ్రతలో చిన్న లోపం కూడా భద్రత, వినియోగదారుని విశ్వాసం, ఆర్థిక వ్యవస్థ, ప్రజల విశ్వాసాన్ని ప్రభావితం చేస్తాయని వివరించారు. అందువల్ల నిజాయితీని ప్రోత్సహించే, పారదర్శకతను పాటించే, నైతిక ప్రవర్తనను ప్రశంసించే వాతావరణాన్ని పెంపొందించు కోవాలని సూచించారు.

సంతోషకరమైన, న్యాయమైన సమాజం కోసం నిజాయితీ, సమగ్రత ఎంతో అవసరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది అవినీతి దుష్ప్రభావాలపై, విజిలెన్స్ అవగాహన వారం సందేశాన్ని వ్యాప్తి చేసే స్కిట్‌ను ప్రదర్శించారు. ఔట్రీచ్ కార్యకలాపాల్లో భాగంగా, రైల్వే పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు సీవీసీ ఇచ్చిన ఇతివృత్తంపై ఇంగ్లీష్, హిందీ వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

## ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆటోడ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు ఆటో డ్రైవర్ల ర్యాలీ నిర్వహించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ఆటోలో కేటీఆర్ ప్రయాణించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎన్నికలకు ముందు ఆటోలో తీసుకెళ్లిన ఆటో డ్రైవర్ (అప్పుడు యజమాని) మష్రత్ అలీ ఆటోలోనే కేటీఆర్ ప్రయాణించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రయాణించిన ఆటో యజమాని రెండు ఆటోలను అమ్ముకుని డ్రైవర్ అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో ఆ ఆటో యజమాని రెండు ఆటోలను అమ్ముకునే పరిస్థితి తెచ్చారని విమర్శించారు. మష్రత్ అలీ పరిస్థితి అడిగి తెలుసుకున్న కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని ప్రతిపక్ష పార్టీగా ఎండగడుతామని హెచ్చరించారు. మరోవైపు గోకుల్ థియేటర్ నుంచి తెలంగాణ భవన్ చేరిన ర్యాలీని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో లభించిన సబ్సిడీలు, బెనిఫిట్స్ అన్ని నిలిచిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ పార్టీయేనని తెలిపారు. ఈ ర్యాలీలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలు చేస్తున్నా.. నిర్లక్ష్యం వీడరే..!

కర్నూలు అమృత్ తెలంగాణ: వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం ప్రయివేట్ ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్యాన్ని మరోసారి కండ్లకు కట్టింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో మేల్కొన్న రవాణా శాఖ అధికారులు గ్రేటర్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రయాణికుల భద్రతను గాలికొదిలేసి, నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్న అనేక బస్సుల డొల్లతనం ఈ తనిఖీలలో బయటపడింది. అయితే, అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నా.. ప్రయివేట్ బస్సు ఆపరేటర్స్ మాత్రం.. తమ బస్సుల్లో ఉన్న లోపాలను సవరించుకోవడం కానీ.. కనీస జాగ్రత్తలు తీసుకోవడం కానీ చేయడం లేదు. వాటితోనే రోడ్డెక్కడం అందరినీ కలవర పెడుతోంది.

## ముగిసిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిం ది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 దుకాణాలకు వచ్చిన 95,137 దరఖాస్తులను 34 కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ల సమక్షంలో డ్రా తీసి 2,601 షాపులను కేటాయించారు. వివిధ కారణాలతో 19 దుకాణాల లాటరీ నిలిపివేశారు. మండలం, జిల్లా, మున్సిపాల్టీ, కార్పొరేషన్ పరిధిలో షాపులు దక్కించుకున్న వారు రెండ్రోజుల్లో నిర్దేశిత లైసెన్స్ ఫీజులో మొదటి విడుత చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ పొందాలని అధికారులు పేర్కొన్నారు. కొత్త షాపులు డిసెంబర్ ఒకటి నుంచి అందుబాటులోకి రానున్నాయని, 2027 నవంబర్ 30 వరకు రెండేండ్లు వీటి కాలపరిమితి ఉంటుందని తెలిపారు. 2023లో 1.32 లక్షల దరఖాస్తులు రాగా ఈసారి 37 వేలకుపైగా తగ్గాయి. దరఖాస్తు ఫీజును రూ.2 లక్షల నుంచి రూ.3లక్షల వరకు పెంచడంతో పాటు పలు చోట్ల వ్యాపారులు సిండికేట్ కావడంతో తక్కువ అప్లికేషన్లు వచ్చినట్టు భావిస్తున్నారు. దరఖాస్తులు తగ్గినా ఫీజు పెంపుతో గతం కంటే రూ.200 కోట్ల వరకు అధికంగా ఆదాయం వచ్చింది. దరఖాస్తుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే మూడొంతులకు పైగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి దాని చుట్టు పక్కల ప్రాంతాల నుంచే రావడం గమనార్హం.

నిలిచి పోయిన షాపులకు నవంబర్ 3న డ్రా

వివిధ కారణాలతో నిలిచిపోయిన 19 మద్యం దుకాణాలకు డ్రా ను నవంబర్ 3న నిర్వహించనున్నట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో నవజాత శిశువుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన నూతన శిశు సంరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరింత అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గిరిజన ప్రాంతం అధికంగా ఉ ండటం, పలు భౌగోళిక, సామాజిక సవాళ్లు ఉన్నా వైద్య బృందం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వైద్య శాఖ చేపడుతున్న చర్యల వలన మాత, శిశు , బాల మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. ప్రతి ప్రసవ కేంద్రంలో, ప్రతి జనన సమయంలో నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. నవజాత శిశు మరణాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఐసీఎంఆర్ కార్యక్రమం లో భాగంగా రిమ్స్ ఆదిలాబాద్, నిలోఫర్, ఏఐఐఎంఎస్ ఆసుపత్రులు, హైదరాబాద్ సహకారంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నారని, ఈ శిక్షణ ద్వారా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ప్రతి శిశువుకూ సమయానికి సురక్షిత సేవలు అందించే నైపుణ్యం పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి వైద్యుడు, నర్సు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలోకి తీసుకురావాలని, ప్రతి శిశువుకు సమయానికి అవసరమైన ప్రాణరక్షక సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం శిక్షణలో నవజాత శిశు పునరుద్ధరణ, తల్లిపాలు అందించే ఉత్తమ పద్ధతులు, కంగారూ మదర్ కేర్, సంక్రామణ నియంత్రణ విధానాలు వంటి అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, డా. ధన్నిగై నాథన్, వైద్యులు, నర్సింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు : జిల్లా కలెక్టర్ రాజార్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం MSN లాబొరేటరీస్‌లో ఉ ద్యోగాలకు ఎంపికైన 17 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 50 మంది యువకులు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 17 మంది అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులై MSN లాబొరేటరీస్‌లో నియామకం పొందినట్లు తెలిపారు. పటాన్‌చేరు (సంగారెడ్డి)లో ఉన్న ఈ ప్రముఖ ఔషధ తయారీ సంస్థలో నియామకం పొందిన వారికి ఉచిత వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇది జిల్లా

యువతకు ఒక మంచి అవకాశం అన్నారు. జిల్లాలో మరిన్ని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, MSN లాబొరేటరీస్ హెచ్.ఆర్. సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహణ

## పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ: జిల్లా కలెక్టర్ రాజార్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియను సోమవారం స్థానిక రత్న గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పారదర్శకంగా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు ఎక్సైజ్ పాలసీ (2025%-%2027) ప్రకారం మొత్తం 40 మద్యం షాపుల కేటాయింపులో, 34 షాపులు లక్కీ డ్రా ద్వారా కేటాయించబడ్డాయి. 10 కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన షాపులకు డ్రా నిర్వహించకుండ, వాటి కోసం మళ్లీ రీ-టెండర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి షాపుకు సంబంధించిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. డ్రా ప్రారంభం నుంచి ముగింపు వరకు మొత్తం ప్రక్రియను ఫోటో, వీడియో రికార్డింగ్ చేయడం ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భద్రతా పరమైన దృష్ట్యా భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపునకు అవసరమైన సదుపాయాలను వేదికపైనే కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు.




అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి సోమవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉ త్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురిసిన నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ కవర్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాను తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ నిలిపివేయాలని, కోతపడ్డ ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జరుగుతుందని, కౌలు రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే సరిహద్దు జిల్లాల్లో అప్రమత్తంగా ఉండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు వంటి పంటల అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేడ్ 'A' రకం ధాన్యానికి క్వింటాలుకు 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు. అదనంగా సన్న వడ్లకు క్వింటాలుకు 500 ప్రోత్సాహక రుసుము అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. పత్తి రైతుల సమస్యలపై అధికారులు, మిల్లుల యజమానులు, రైతులు కలిసి చర్చించి పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. 12 శాతం తేమ కలిగిన పత్తిని నేరుగా సీసీఐ (CCI) కొనుగోలు చేస్తుందని, 12 శాతం పైగా తేమ ఉన్న పత్తిని మాత్రం ఈరోజు మాత్రమే ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు క్వింటాల్‌కు రూ. 6,950 ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, నోడల్ అధికారి కేశవులు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలపు వల తో ఎనిమిది లక్షల స్వాహా.

గొంతు మార్చి, ప్రజలను ఏమార్చి మోసం చేస్తున్న ఘరానా మోసగాడి అరెస్ట్.
అమ్మాయిల గొంతుతో మాట్లాడుతూ సైబర్ మోసం చేస్తు ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ఘరానా ముఠా అరెస్ట్.
రూ 1.5 లక్షలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం.
రెండు రోజుల్లో చేదించిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు.
నల్గొండలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన జిల్లా పోలీస్.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.
చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ సెల్



మీడియాతో మాట్లాడుతున్న అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1. మాలోత్ మంజి ఏ కృష్ణవేణి (21) s/o బాలు, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A2. బుక్య గణేష్ (19) s/o శ్రీను,రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A3. రూపవత్ శ్రావణ్ కుమార్ (18) s/o శంకర్, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

వివరాలలో

మద్దతు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఎం లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు ఈనెల 25వ తారీఖున ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

కేసు వివరాలు


స్థానిక ఆదిలాబాద్ ఒకటి ఒకటైన పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బాధితుడు తన వివాహానికై ఆన్లైన్ నందు మరియు యుట్యూబ్ నందు వివాహ వధువుల కొరకై శోధిస్తున్న సమయంలో కృష్ణవేణి అనే అమ్మాయి ఫోటోతో యూట్యూబ్ నందు రూపవత్ శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి బాధితునికి పరిచయమై కృష్ణవేణి అనే అమ్మాయి ఉందని నమ్మబలికి మాలోత్ మంజి అనే మోసగాని పరిచయం చేశాడు. ప్రధాన నిందితుడు మాలోత్ మంజి బాధితున్ని కృష్ణవేణి అనే అమ్మాయి పేరుతో, మహిళ గొంతుతో మాట్లాడి తను ఒక ధనవంతురాలని తన ఆస్తులు కోర్టు నందు చిక్కుకురాయని నమ్మబలికి, లాయర్ కి డబ్బులు ఇవ్వాల్సి వస్తుంది అదేవిధంగా వారి వివాహం తర్వాత తన ఆస్తులను తన వ్యాపారాన్ని బాధితుడు పూర్తిగా చూసుకోవాలి అని చెప్పి, అతని వద్దనుండి విడతలవారీగా ఎనిమిది లక్షల రూపాయలను మోసం చేసి తస్కరించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా తనకు బంగారం వ్యాపారాలు ఉన్నాయని వాటన్నింటిని నువ్వే చూసుకోవాలని నమ్మించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంలో మహిళ గొంతుతో మాట్లాడిన ప్రధాన నిందితుడి మోసంలో పడిన బాధితుడు తనకు విడుదలవారీగా ఎనిమిది లక్షలు ఇచ్చి మోసపోవడం జరిగిందని 1930 ద్వారా సైబర్ ఫిర్యాదు చేయగా, ఈనెల 25వ తారీఖున ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, సైబర్ సెల్ మరియు వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందం సూర్యాపేట జిల్లా వద్ద నుండి ముగ్గురు నిందితులను పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మీరు వద్దనుండి ఒకటిన్నర లక్షల రూపాయల నగదు మరియు మూడు మొబైల్స్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో wps ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సైబర్ సెల్ ఎస్ ఐ గోపికృష్ణ, వన్ టౌన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గోకుల్ జాదవ్, హెడ్ కానిస్టేబుల్ ఏ రమేష్, ఐటీ సెల్ కానిస్టేబుల్ అన్వేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ల అమలు బాధ్యత కేంద్రానిదే..

జన్నారం :అమృత్ తెలంగాణ: బీజేపీ వైఖరి దొంగే దొంగ అన్నట్లు ఉన్నదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కొండ గొర్ల లింగన్న అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకోవడంతోనే చట్టబద్ధత కాలేదని అన్నారు. ఈనెల 18న జరిగే బంద్ను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టే విధంగా ఈ బంద్ సాగాలన్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయ వాదులు, ప్రజాతంత్ర వాదులు భాగస్వాములు కావాలని కోరారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును, కేంద్ర ప్రభుత్వానికి పంపితే ఆరు నెలలైనా కేంద్రం స్పందించడంలేదన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి. అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్.


నిర్మల్ అక్టోబర్ 27 నిర్మల్ జిల్లా నవంబర్ 27 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ లో గల 534 సర్వేనెంబర్ లోనీ ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నీ ఏర్పాటు చేయాలని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కి వినతి పత్రం అందజేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, మాట్లాడుతూ జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపయోగపడే విధంగా జిల్లా కి స్టడీ సర్కిల్ ని కేటాయించాలని వారు కోరారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, ఆకుల రమేష్, మదస్తు భూమేష్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు

# రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం హైదరాబాద్ నుండి వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురిసిన నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ కవర్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాను తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ నిలిపివేయాలని, కోతపడ్డ ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా జరుగుతుందని, కౌలు రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే సరిహద్దు జిల్లాల్లో అప్రమత్తంగా ఉండి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం, సోయాబీన్, కందులు, పెసలు వంటి పంటల అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేడ్ '%ూ%' రకం ధాన్యానికి క్వింటాలుకు 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధర నిర్ణయించబడిందని తెలిపారు. అదనంగా సన్న వడ్లకు క్వింటాలుకు 500 ప్రోత్సాహక రుసుము అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. సి.సి.ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చిస్తూ, తుఫాను ప్రభావం కారణంగా రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట తడవకుండా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. తుఫాను ప్రభావం గురించి రైతులకు తెలియజేసి అప్రమత్తం చేయాలని, అవసరమైతే వచ్చే మూడు రోజుల పాటు వరి కోతలు నిలిపివేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, అధికారులు విజయలక్ష్మి, రాజేందర్, సుధాకర్, నర్సయ్య, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 27 జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల 46 వేల విలువైన చెక్కులను తన క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 27 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, డబ్బా గ్రామంలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో రైతులు క్వింటాల్‌కు 2400 రూపాయల చొప్పున మొక్కజొన్నను అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మార్క్‌ఫెడ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజు సూచించారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్ అశోక్ కుమార్

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

మహిళల భద్రతకు ప్రాధాన్యం నేరాల నియంత్రణకు కఠిన చర్యలు







కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 27 పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి. ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టింది. ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సి.ఐ సురేష్, అనిల్ కుమార్, ఎస్సై లు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి పై దాడి కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమాన

జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 27 తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెల్లి లక్ష్మణ్ ను మద్యం మత్తులో బెరిగిడి ప్రశాంత్ అనే వ్యక్తి దాడి చేసిన ఘటన నిందితుడి కి రెండు సంవత్సరల జైలు శిక్ష మరియు రూ 4200 /- జరిమాన విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య ఈ రోజు తీర్పు వెలువరించారు. కేసు వివరలోనికి వెళ్తే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెల్లి లక్ష్మణ్ కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తేదీ 13.11.2022 న రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో తాటిపల్లి లో గల BC సంఘం భవనానికి వెళ్లి అక్కడ గద్దెమీద కూర్చుని ఉండగా బెరిగిడి ప్రశాంత్ s/o నర్సయ్య, వయస్సు 30 సంవత్సరాలు, తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి మత్తులో అక్కడికి వచ్చి లక్ష్మణ్ ను తిడుతూ, కుడిచేతితో చెంప మీద కొట్టి, నా మెడ వంచి, వీపు మీద కొట్టడం జరిగినది .అంతేకాక, తన బైక్ తో ఢీ కొట్టి కిందపడేసి గాయపరచడం జరిగినది. బాధితుడు గాయాలతో పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు బెంగిడి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 2 సంవత్సరాలజైలుశిక్ష, 4200 జరిమాన విధిస్తూ జూనియర్‌సివిల్ జడ్జి లావణ్య ఈ రోజు తీర్పు వెలువరించారు.

# రైతులతో చర్చించి పత్తి కొనుగోలు సమస్య పరిష్కారం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అదిలాబాద్ మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసనసభ్యులు పాయల్ శంకర్ తో కలిసి సోమవారం ఏర్పాట్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. జిల్లాలో మార్కెట్ యార్డ్ పరిధిలో మొత్తం 17 ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలపై అధికారులు, మిల్లుల యజమానులు, రైతులు కలిసి రెండు గంటల పాటు చర్చించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 12 శాతం తేమ కలిగిన పత్తిని నేరుగా సీసీఐ (CCI) కొనుగోలు చేస్తుందని, 12 శాతం పైగా తేమ ఉన్న పత్తిని మాత్రం ఈరోజు మాత్రమే ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులు రూ. 6,950 ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం పలు ఏర్పాట్లు చేపట్టిందని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు పత్తిని తగిన రక్షణ చర్యలతో మార్కెట్ కు తీసుకురావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం మార్కెట్ యార్డ్ లో భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శాసనసభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ, రైతుల కోసం జిల్లా కలెక్టర్ చేసిన చర్యలు ప్రశంసనీయం అని అన్నారు. మార్కెట్ యార్డ్ లో భోజన సదుపాయం,

ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయడం పట్ల కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. రైతులందరూ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ నోడల్ అధికారి కేశవులు, మార్కెటింగ్ AD గజానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా కృషి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్...



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పండించిన పత్తి, సోయా మొక్కజొన్న పంటలకు మద్దతు ధర లభించేలా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయమార్కెట్ యార్డులో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా తూకం కంటాలకు ప్రత్యేక పూజలు చేసి, పంటను మార్కెట్ కు తీసుకువచ్చిన తొలి రైతును సన్మానించి కొనుగోలను లాంచనంగా ప్రారంభించారు. క్వింటాలు మొక్కజొన్న పద్ధతు ధరరూ. 2400 ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేపడుతున్నాయని తెలిపారు. మద్దతు ధర కంటే తక్కువగా వ్యాపారాలు కొనుగోలు చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారని, మద్దతు ధర లభించేలా కృషి చేస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అద్ది బోజా రెడ్డి, మార్కెట్ అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో "మెగా రక్తదాన శిబిరం"

స్వయంగా రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీ
జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ తండోప తండాలుగా తరలి వచ్చిన రక్త దానం చేస్తున్న ప్రజలు
వ్యాపార వేత్తల నుండి ఆటో యూనియన్ల దాకా.. చాలా మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు
ఇప్పటి వరకు 350 కి పైగా ప్రజలు రక్తదానం చేశారు
పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు
ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆధ్వర్యంలో లి"మెగా రక్తదాన శిబిరం" ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి, పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఎస్పీ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, కూడా రక్తదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ ప్రజలు తరలివచ్చారు. రక్తదానంలో వ్యాపారవేత్తలు, రైతులు, ముఖ్యంగా యూత్, ఆటో యూనియన్లు, 30 మందికి పైగా %ణవీనూ%(జిల్లా మెడికల్ హెల్త్ ఆర్గనైజేషన్) సిబ్బంది వంటి విభిన్న వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం ఈ మెగా రక్తదాన శిబిరంలో నిర్మల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తానూర్, భైంసా, లోకేశ్వరం, కాల్వ,జాం, సారంగాపూర్ దస్తూరాబాద్, కడెం,ఖానాపూర్, పెంబి వంటి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి, పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

"ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే కొత్త జీవితం



ఇవ్వడమే. రక్తదాతలు సమాజంలో నిజమైన దేవుళ్లు" అని ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది అని పేర్కొన్నారు.

ఈ మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# నూతన అడెల్లి పోచమ్మ దేవాలయం ఘనంగా ప్రారంభం



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ నూతన ఆలయం నవంబర్ 7 శుక్రవారం కొత్త విగ్రహ ప్రతిష్టాపన – మాలధారణ అక్టోబర్ 28 నుంచి కార్యక్రమాలు ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా భక్తులందరూ పాల్గొని తల్లి ఆశీస్సులు పొందాలని అడెల్లి పోచమ్మ దేవస్థాన కమిటీ చైర్మెన్ సింగం భోజా గౌడ్ తెలిపారు. వేద పండితులు చంద్ర శేఖర్ శర్మ,శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఆలయంలో భక్తులకు మాలధారణ ఉంటాంధన్నారు. అమ్మవారి సేవలో పాల్గొను ఆసక్తి ఉన్న భక్తులు ఉదయం ఆలయానికి చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటి,ఆలయ కార్యనిర్వహణ అధికారి భూమయ్య అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంను ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయిరు.అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వెల్లడించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ..




జన్నారం :అమృత్ తెలంగాణ: అమృత్ తెలంగాణ: జన్నారం మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట లచ్చన్న ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 250 స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, మునుమందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ ఎర్ర ప్రవీణ్, లయన్ అనుముల రాజన్న, లయన్ శ్రీకాంత్ రెడ్డి ,లయన్ అంజితరావు, లయన్ మల్యాల బాబు, లయన్ కొమురవెల్లి లచ్చన్న , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు అమ్మాయిని టాలెంట్ గుర్తించాల్సిందే..!



టాలీవుడ్ లో సైడ్ రోల్స్ తో పాటుగా చిన్న సినిమాల్లో హీరోయిన్ గా చేస్తూ మెప్పిస్తున్న భామ పూజిత పొన్నాడ. తెలుగు అమ్మాయి అయిన పూజిత రంగస్థలం లో ఆది పినిశెట్టి లవర్ గా కనిపించి అలరించింది. అందం అభినయం ఉన్నా సరే అమ్మడికి లక్ కలిసి రావట్లేదు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆడియన్స్ కి పెద్దగా రిజిస్టర్ అవ్వట్లేదు. వచ్చిన అర కొర అవకాశాలనే చేస్తూ కెరీర్ వెళ్లదీస్తుంది అమ్మడు. సినిమాల కన్నా ఫోటో షూట్స్ తో ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుంది పూజిత. అందుకే అమ్మడి సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా ఎక్కువగానే ఉన్నారు. తరచూ తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజిత. అయితే తన గ్లామర్ సైడ్ కన్నా తన క్యూట్ లుక్స్ తో ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు బీచ్ లో శారీ లుక్ లో ఫోటో షూట్ చేసింది. అది చూసిన కుర్రాళ్లు పూజిత నా హృదయ దేవత నువ్వే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ శారీలో వావ్ అనిపించేలా అమ్మడి అందాలు కేక పెట్టిస్తున్నాయి. సరైన ఛాన్స్ వస్తే చాలు తన టాలెంట్ ఏంటో చూపించాలని చూస్తున్న పూజిత పొన్నాడకి అలాంటి అవకాశం రావట్లేదని చెప్పొచ్చు. లాస్ట్ ఇయర్ ఓదెల రైల్వేస్టేషన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన పూజిత ఆకాశ వీధుల్లో అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం రవితేజ రావణాసుర తో పాటుగా తమిళంలో భగవాన్ సినిమా చేస్తుంది పూజిత. తెలుగు అమ్మాయి కదా గ్లామర్ విషయంలో అడ్డు చెబుతుందేమో అనుకుంటే తను చేస్తున్న సినిమాల్లో లిప్ లాక్స్ ఇస్తూ ఫుల్ కోపరేట్ చేస్తుంది పూజిత. అలాంటిది స్టార్ ఛాన్స్ వస్తే రెచ్చిపోకుండా ఉంటుందా చెప్పండి. కానీ అలాంటి ఛాన్స్ ఒకటి ఇచ్చి ఆమెను ఎంకరేజ్ చేస్తే మాత్రం పూజిత నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది.

# 'పౌజీ' కోసం వాళ్లిద్దరి మధ్యా పోటీ!





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ పౌజీ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. 1800 ఏళ్ల కాలం నాటి పీరియాడిక్ స్టోరీలో అద్భుతమైన లవ్ స్టోరీని ఆవిష్కరి స్తున్నాడు. ఇందులో అందమైన ప్రేమ కథతో పాటు అంతకు మించి కళ్లు చెదిరే భారీ యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఉంటున్నాయి. ఇందులో డార్లింగ్ కి ప్రభాస్ కి జోడీగా ఇమ్మాన్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే లాంచింగ్ రోజే అమ్మడు అభిమానుల మనసులు దొచేసింది. తన అందచందాలతో నెట్టింట సంచల నమైంది. అటుపై డాన్సులో తానెంత ప్రొఫెషనల్ అన్నది ఓ వీడియో ద్వారా అర్దమైంది. అంతటి ట్యాలెం టెడ్ బ్యూటీ ఇంతకాలం ఎక్కడ ఉంది? అనే చర్చకు తెరి తీసిందంటే? ఇమాన్వీ పై ఏ రేంజ్ లో హై వచ్చిందో అర్దమవుతుంది. ఇమాన్వీలో ఇవన్నీ చూసే హను ఛాన్స్ ఇచ్చాడన్నది అంతే వాస్తవం. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..? అయితే ఇందులో సెకెండ్ లీడ్ కూడా ఒకటుంది. ఆ పాత్ర కోసం ఇప్పటికే మృణాల్ ఠాకూర్ ను పరి శీలిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ మృణాల్ నటిస్తే ఫ్రెష్ ఫీల్ రాదు ? అన్న ఆలోచనలోనూ హను ఉన్నాడుట. ఈ నేపథ్యంలోప్రత్యామ్నాయంగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీని పరిశీలిస్తున్నారుట. కల్కి 2898 లో దిశా నటించిన సంగతి తెలిసిందే. తెరపై కనిపించింది కాసేపే అయినా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసింది. ఈ నేపథ్యంలో మృణాల్ కంటే దిశా పటానీ అయితే బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దీంతో మృణాల్–దిశా పటానీ మధ్య ఛాన్స్ విషయంలో పోటీ కనిపిస్తుంది. మృణాల్ ఠాకూరు కూడా ఇప్పటి వరకూ ప్రభాస్ తో నటించే ఛాన్స్ రాలేదు. అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఇప్పుడా ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారుతున్నట్లు కనిపిస్తుంది.

# శ్రీలంక తీరంలో బికినీ బ్యూటీ వేషాలు

ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. గోవా టూరిజం అంతకంతకు దిగజారుతోందని నివేదికలు ఉన్నా .. లక్ష్యద్వీప్ టూరిజాన్ని డెవలప్ చేయాలని ప్రభుత్వం పూనుకున్నా.. మాల్దీవులకు డిమాండ్ తగ్గలేదు. ఒంటరి దీవుల్లో చిల్ అయ్యేందుకు తారలు ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇతరులకు భిన్నంగా నేహా శర్మ ఇటీవల శ్రీలంక తీరంలో తళుక్కున మెరిపించింది. బ్లాక్ మోనోకినిలో హృదయాలను కొల్లగొట్టింది. బీచ్ లో అందమైన భంగిమలతో నేహా శర్మ చెలరేగిపోయింది. నేహా ఫిట్‌నెస్ ఫ్రీక్ అన్న సంగతి తెలిసిందే. జిమ్‌లు స్టూడియోల వెలుపల ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు కూడా జిమ్ లో కసరత్తులు చేసాకే ఇలా బీచ్ లో ప్రత్యక్షమైంది. ప్రస్తుతం ఈ ఫోటోలను యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం! కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నేహా చివరిగా విజయ్ దేవరకొండఫ్యామిలీ స్టార్‌లో అతిథి పాత్రలో కనిపించింది. కానీ ఈ సినిమా ఫ్లాపైన సంగతి తెలిసిందే. టాలీవుడ్ బాలీవుడ్ లో కొన్ని పెద్ద సినిమాల్లో నటించినా కానీ నేహా శర్మ ఫేట్ మారలేదు. కాంపిటీషన్ లో ఈ భామ వెనకబడింది. నేటితరం చిల్లింగ్ గాల్స్ రేసులో దూసుకుపోతున్నా, నేహా కేవలం మోడలింగ్ అసైన్ మెంట్స్ ఇన్ స్టా పోస్టులకు పరిమితమైంది. హేరాఫేరి 3 లో నటిస్తోందని కబురందినా కానీ ఈ సినిమా తాజా అప్ డేట్ అందలేదు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# వీరమల్లుతో అందాల భామ.. అంతా సిద్ధం..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. సినిమాలో ఇప్పటికే నిధి అగర్వాల్ జాక్వెలిన్ లాంటి అందాల భామలు నటిస్తుండగా మరో అందాల భామ నోరా ఫతేహి కూడా భాగం అవుతుందని తెలుస్తుంది. బాహుబలి సినిమాలో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఓ పక్క బాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉంటుంది. అయితే సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఏ చిన్న ఛాన్స్ వచ్చినా సరే కాదనకుండా చేస్తుంది అమ్మడు. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా లో కూడా నోరా ఫతేహి రిజిస్టర్ అయ్యే రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. ఈ నెల చివరన మొదలయ్యే షెడ్యూల్ లో నోరా పాల్గొంటుందని తెలుస్తుంది. ఆమెతో కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తుంది. వీరమల్లు సినిమాలో తన పాత్రతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని అలరించనుంది నోరా ఫతేహి. వచ్చిన ప్రతి ఛాన్స్ వదలకుండా చేస్తూ వస్తుంది నోరా. అందాల భామ బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో అలరిస్తుంది. తెలుగులో కూడా అలాంటి ఛాన్స్ లే వస్తుండటంతో ఇక్కడ కూడా తన టాలెంట్ చూపిస్తుంది. ఇక వీరమల్లు లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ లో నటించడం ఆమె కెరీర్ గ్రోత్ కి హెల్ప్ చేస్తుందని చెప్పొచ్చు. హరి హర వీరమల్లు సినిమా క్రిష్ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఫ్యాన్స్ అంతా సరికొత్త పవన్ కళ్యాణ్ ని చూస్తారని తెలుస్తుంది. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా జాగ్రత్త వహిస్తున్నారని తెలుస్తుంది. కొన్నాళ్లుగా షూటింగ్ వాయిదా పడుతుండగా ఈసారి పవన్ సినిమా పూర్తి చేసేందుకు పూర్తి డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా పవర్ స్టార్ ఫ్యాన్స్ అందరిని మెప్పించేలా చేస్తుందని అంటున్నారు. ఈ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ కి కుదరకపోతే దసరాకి వాయిదా వేసే ఛాన్స్ ఉందని టాక్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com